అమ్మా, సుగుణమణీ

నీవద్దనుంచి చాలారోజులనుండి ఉత్తరము వచ్చుట లేదు. నేను రెండు మూడు ఉత్తరములను వ్రాసితిని. వాటికైనను జవాబు వ్రాయలేదు. నామీద కోపమువచ్చినదా యేమి? లేక నన్ను సాఫుగా మరచి పోయినావా? నిన్నొక్క మాఱు చూడవలెనని నాప్రాణము తపించుచున్నది, సెలవునకు నిన్ననే దరఖాస్తు పెట్టినాను. దొరికినతోడనే వచ్చి నిన్ను చూచెదను. అదిగాక నెలరోజులపాటు నిన్నిక్కడికి తీసుకరావలెనని కూడ నున్నది. పిల్లలు నీవు బాగాయున్న సంగతి ఉత్తరము వ్రాయుము.

తండ్రి

రాజారావు.

తండ్రి వ్రాసినది విన్నతోడనే సుగుణమణి గుండెలు చల్లబడెను. మనకిది ఆశ్చర్యముగా తోచవచ్చునుగాని వెనుక రెండవ కుఱ్ఱవాని అన్నప్రాశనమునకు వచ్చినప్పుడు ఆమె సంసార మెట్టి స్థితిలో నుండెనో ఇప్పుడెట్లున్నదో యించుక విచారించిన మనకే జాలి వేయును. అప్పుడు సుగుణమణి యింట లక్ష్మి కలకలలాడుచుండెను. మనస్సునకు హాయియుండెను; ముఖమందు కళయు నాట్యమాడుచుండెను, అప్పుడు నలుగురితో తలయెత్తి మాటాడుటకు వీలుండెను. ఇప్పుడో!

తన తండ్రి బ్రతికియున్నప్పుడు ఆయన స్నేహితుడైన. ఒక వైద్యుడు కనికరముచే ప్రతిదినమును వచ్చి నాడి పరీక్షించి తగుఔషధమునిచ్చి యించుక సహాయము చేయుచుండెను. ఆయన ఆమె ఎక్కడనో పడుటచే అట్లు రోగగ్రస్తురాలయ్యెననుకొనెను గాని నిజము నెఱుగడు. సుగుణ ఆసంగతి ఎవరికిని చెప్పక దాచియుంచెను. పాపము, ఇంకను భర్తయన్న ఎంతప్రేమ !

ఇట్లు దినములు గడచుచుండెను. ఆమెజబ్బుకూడ దినదినప్రవర్ధమానమై క్షయరోగముక్రిందికి దిగెను. ఆహాహా రాత్రిములు మూలుగుచు పిల్లలగతి ఏమగునాయని చింతిల్లుటయేగాని ఆమెకు మరొక చింత లేదు. కొన్నాళ్ళకు ఒకనాటి ఉదయమున ముగ్గురు పిల్లలును నిద్రనుండిలేచి మంచము చుట్టును గూర్చుండి, ఏకధారగా కన్నీరుగార్చుచున్న తల్లి వంక రెప్పవాల్పక చూచుచు నివ్వెఱపడి, కొంతసేపటికి వారును హోహారుమని యేడ్చిరి తల్లి గుండెయు కరిగి ఆమె రోదనము కెక్కువ యయ్యెను, అట్టివారి దావానలశోకములు పరులరాతిగుండెలనైనను పగులగొట్టు శక్తిగలిగియుండెను. పెద్దపిల్లవాడు ఏడ్పుయేడ్చి, "అమ్మా యింకనేలయేడ్చెదవు? నీకు జబ్బెక్కువగు" ననుచు ముద్దుమాటలతో సూాఅడించి, తన చిన్నికోమల హస్తములతో నామె కన్నీరు తుడుచుచుండెను. ఇట్టి సమయమున బంగుట నెవరినో దడబడమాటలు విన

కూడ ఎంతతలపోసినను పిల్లలనుకనిన సమయమునందే గాదు కాని
సమయమునందును భగవంతుఁడే ప్రత్యక్షము వచ్చి పెద్ద మార్గముల
చూపునను విశ్వాసముతో ధైర్యమును వహించియుండెను.

ఇప్పటికి ఈ సంగతులను ఇట్లుండనిచ్చి తిరిగి కొంతసేపు
కేశవునివంక తిరుగుదము. అనాథ కోపావేశముచేత చెడాపు
కాళ్ళతో ఎగిరి తన్ని వెళ్ళగొట్టుటవలన, ఇంతవరకును తిరిగి
హరిదాసి వేగమును చూపించిన మహిమగారి యిల్లుఅమ్మివేసి
నకారణముచే చేతిలో కొంత ద్రవ్యము ఉండెను. ముందర
“కరాళి” దేశి సమయమునకు పదహేను పాసకములకు ఒక
వెయ్యిరూపాయిల నగలుచేయించియిచ్చెను. తరువాత కొంత
డబ్బు సారాకిందను మరికొంత యితరములైన ఖర్చుల
క్రిందను పోవుచుండెను. ఆవేశ్యాస్త్రీయు సమయము కని
పెట్టి షోడశోపచారములను చేయుచు కొంచెపు దినములను
ఆశించిన తుమ్మెద చందమునను పుష్పమునజేరిన తేనెటీగపగిది,
చెట్టునపెనవేసిన తీగవలెనున్నదై, సారమునంతను లాగు
చుండెను. వేశ్యాస్త్రీలపని యిదియేగదా? ఏదోవిధముగ డబ్బున్నవారి
ముందరజేరి, సన్యాసినులవలె ఇల్లు ... కిలి ... ముమ్మిడగు
వరకు తియ్యనిమాటలతో పిలిచిపిలిచి ప్రేమాగ్ని చేసి పంపు
దురు. ఇట్టి అదృష్టహీనులను మనము దలచి బాధపడనేల? గొప్ప
గొప్ప యుద్యోగములలోనుండి పగలంతయు గడచి రాత్రి
యందు తెల్లని వస్త్రములవేసుకొని, సుగంధద్రవ్యముల పూసు
కొని వేశ్యాకాంతలయిండ్లకు నాగరికులవలె పోవువారు అనదిన

